

అద్దంముందు నిలబడి అటూ ఇటూ తిరుగుతూ తనని తాను చూసుకుంది శాంత. చెవులకి పెట్టుకున్న దుద్దులు 'డ్రస్'తో మ్యాచ్ కాలేదనిపించి వాటిని మార్చేసింది. మళ్లా అద్దంలో చూసుకుని సంతృప్తిగా నవ్వుకుని కూనిరాగాలు తీస్తూ బయలుదేరింది.

ఈమధ్య అలంకరణపట్ల తను చూపుతున్న శ్రద్ధ అందరూ గమనిస్తున్నారు. చదువుకునే రోజుల్లో తన అందాన్ని అంతా తెగ పొగిడేవారు. నిజానికి అప్పట్లో తను కావాలని ఏ అలంకరణా చేసుకునేదికాదు. ఇప్పుడు మాత్రం! ఉద్యోగంలో ప్రవేశించి కాస్త వయసు పెరిగిందన్న మాటేకాని, తన అందం ఏం తగ్గిందని ?

"అమ్మా! నేనలా వెళ్లొస్తా." వీధి గదిలోంచి కేకేసింది. ప్రక్కింటావిడతో మాట్లాడుతున్న శాంత తల్లి సరస్వతమ్మగారు యిటు తిరిగి, "వెడుతున్నావామ్మా! పెళ్లి అవగానే వచ్చేసెయ్! భోజనాల వరకూ వుంటే చాల ఆలస్యం అవుతుంది" అంది.

హాల్లో పడక్కుర్చీలో పడుకుని పేపరు చదువుతున్న వెంకట్రామయ్యగారు మాత్రం "ఎందు

కమ్మా! శలవు రోజునయినా హాయిగా కూర్చోక ఆ పెళ్లిళ్లకీ వాటికీ. .'' అటుండగానే,

''అఁ! చాల్లెండి! మీరు కూర్చున్నారుగా, హాయిగా!'' అని సాగదీస్తూ, ''నువ్వెళ్లిరామ్మా! ఆయనెప్పుడూ అంతే!'' అంటూ కూతుర్ని పంపించి తను కబుర్లలో పడిందావిడ

శాంత నవ్వుకుంటూ బయటకొచ్చింది.

ఎదురింటి ముందు రిక్షాలోంచి యెవరో దిగుతున్నారు. ''అరె! శశిరేఖ వచ్చిందే! ఎంత పెద్దదయింది?'' అనుకుంది శాంత

శశిరేఖ తనని చూస్తూనే గబగబా అటు వచ్చేసింది, ''బాగున్నారా, శాంతగారూ!'' అని పలకరిస్తూ.

కుశలప్రశ్న లయ్యాక, ''మీరెక్కడికో వెడుతున్నట్లుంది వెళ్లిరండి శలవులంతా యిక్కడే వుంటానుగదా! కావలసినంతసేపు మాట్లాడుకోవచ్చు'' అంటూ తనను పిలుస్తున్న బామ్మగారికేసి చెయ్యి ఊపుతూ వెనక్కి వెళ్లింది

శశిరేఖని చూస్తుంటే శాంతకి చాల సంతోషంగా వుంది ''తనంటే ఎంతో ఆపేక్ష ఆ పిల్లకి'' అనుకుంది మనసులో. వాళ్ల నాన్నగార్కి హైదరాబాద్‌లో ఉద్యోగం ఇక్కడున్న తన బామ్మగారిని చూట్టానికి తరచూ శశిరేఖ వస్తూంటుంది.

ఆలోచనలన్నీ అటువైపు మళ్లడంతో, ఆరేళ్ల క్రిందటి సంగతులు జ్ఞాపకానికి రాసాగాయి శాంతకి.

ఆ ఏడు వేసవి శలవల్లో శశిరేఖ, వాళ్ళ అన్న రవి వచ్చారు వాళ్ల బామ్మగారింటికి. మాటల్లో, రవి బియ్యేస్సీ ఆఖరి సంవత్సరం చదువుతున్నాడని చెప్పింది శశి శాంత ఆ ఏడే బియ్యే మొదటి సంవత్సరం చదివింది శశిరేఖ వాళ్ళ అన్నకంటే అయిదారు సంవత్సరాలు చిన్నది

ఒకరోజు శాంత తన స్నేహితురాలింటికి వెళ్లి వస్తుంటే రోడ్డుమీద ఆ అబ్బాయి కనిపించాడు. 'ఇతనిక్కడెందుకున్నాడా' అని మనసులో అనుకుని, తన మానాన తను నడుస్తోంది.

కొద్దిసేపటికి వెనకనుండి, ''ఏమండీ!'' అని పిలుపు వినిపించి తిరిగి చూసింది అతను తన వెనకనే వస్తున్నాడు ఇద్దరూ ఆగిపోయారు

''నా పేరు రవి శశిరేఖ నా చెల్లెలు''

''అవును తెలుసు. ఏం?'' అడిగింది శాంత

కొన్ని సెకన్లపాటు అతనేమీ మాట్లాడలేక పోయాడు ఎందుకో ముఖంనిండా చెమటలు పడుతున్నాయి చెయ్యి, గొంతు వణుకుతుండగా, జేబులోంచి మడతపెట్టిన కాగితం ఒకటి తీసి తన చేతిలోపెట్టి ''చదవండి'' అంటూ వెళ్లిపోయాడు

అప్పుడు తనకీ ఒణుకు పట్టుకుంది అంతకుముందెప్పుడయినా అల్లరి కుర్రాళ్ళు తమ వెంటపడి యేవో వెకిలిచేష్టలు చేయడం శాంతకీ, ఆమె స్నేహితురాళ్లకీ పరిపాటే అయితే ఎవరూ యిలా ఉత్తరం వ్రాసియివ్వడం జరగలేదు ఆ వుత్తరం యేమిటో ఆమెకి కొంతవరకు తెలుస్తూనేవుంది ఏం చేయాలో తోచక, కొద్దిదూరం నడిచివెళ్లి ఒకచోట ఆగి అది చదవసాగింది.

శాంతా!

నాకంటే చిన్నదానవని యేకవచనంలో సంబోధిస్తున్నాను ఇలా వుత్తరం వ్రాయడం తగదని నా వివేకం హెచ్చరిస్తున్నా, మనసును కలవరపెడుతున్న ఆశ నాచేత యిలా రాయిస్తోంది ఒక్క మాటలో చెపుతున్నాను – నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నీలాంటి యువతి ప్రేమ 'వరం' లాంటిదనీ, ఇంతటి అందం, తెలివిగల యువతిని ఆశించడం నా అర్హతకి మించినదనీ భయపడుతూనే, నా అదృష్టాన్ని పరీక్షకు పెడుతున్నాను ఏ దేవత అయినా కరుణించి, నీ ప్రేమను పొందే అదృష్టం నాకు కలిగిస్తే బహుశా నా అంత అదృష్టవంతుడు మరొకడుండడేమో!

నా ఆశ దురాశ కాదని నువ్వు అనుకుంటే, యీ వుత్తరం నాకు తిరిగి అందజేయటమే అందుకు గుర్తుగా భావిస్తాను.

నీవాడి ననుకోగోరే,

రవి.''

అప్పటికి శాంతకి ప్రేమలు, పెళ్లిళ్ల అంటే ఏ అభిప్రాయమూ లేదు. ఇటువంటి సంఘటనలు కథల్లో చదివేది. భర్త అంటే ఆమె మనసులో ఒక పెద్దమనిషి రూపం గోచరించేది ఆమెకీ వుత్తరం అందించటం కుర్రతనపు చేష్టగా తోచింది దాన్ని తల్లితండ్రులకి చూపించాలని మొదట్లో అనుకొంది కాని అందువల్ల ఏం జరుగుతుంది? వాళ్ల పెద్దవాళ్లకు చెప్పి బహుశా 'రవి'ని మందలిస్తారు. తనపట్ల అంతటి 'ఆరాధనా' భావాన్ని కలిగివున్న వ్యక్తిని అలా అవమానించడం అన్యాయంగా తోచిందామెకి. అలాగని అతడు కోరినట్లు ఆ వుత్తరం అతనికి అందజేయడం అంతకన్నా యిష్టంలేదు. అంతవరకూ ఏ అభిప్రాయమూ లేని వ్యక్తిమీద ఎక్కణ్ణించి పుట్టుకొస్తుంది ప్రేమ?

రెండురోజుల తరవాత రవి ఒక్కడే వాళ్ల ఊరు వెళ్లిపోయాడని శశిరేఖ చెప్పింది శాంత మనస్సులో లీలగా కొంచెం బాధ కలిగింది ''పాపం ఎంత నిరాశపడ్డాడో!'' అనుకొంది అయినా తనేం చేయగలదు? తరవాత ఆ సంగతే మర్చిపోయింది.

''ఇప్పుడేం చేస్తున్నాడో అతను?'' అనుకుంది శాంత.

* * *

స్నేహితురాలి పెళ్లినుండి ఇంటి కొచ్చేసరికి మధ్యాహ్నం రెండయింది. ''ఏమిటే తల్లీ! ఇంతాలస్యం అయింది?'' అంటున్న తల్లి మాటలు వినిపించుకోకుండా మేడమీద కెళ్లిపోయింది శాంత కూతురి మొహం ఎందుకంత చిరాగ్గా వుందో తెలీక తల్లికూడా ఆమె వెనకనే మేడమీద కెళ్లింది

''ఏమ్మా! భోజనం చేశావా? అలా వున్నావేం?'' అడిగింది.

''ఏం లేదు'' అంటూ ముభావంగా బట్టలు మార్చుకోసాగింది శాంత.

తల్లి మరీ మరీ బుజ్జగించి అడగ్గా

''అసలీ అమ్మలక్కలకి బుద్ధు లెందుకుండవో? ఊళ్ళో అందరి పెళ్లిళ్ల విషయాలూ వాళ్ళకే కావాలి'' అంది. ఆ మాటలు ఎవరినో ఉద్దేశించి అన్నా, ఆవిడ ముఖం కొంచెం మ్లానమైంది

నవ్వు తెచ్చుకుంటూ, ''ఏమ్మా! ఎవరేమన్నారు?'' అడిగింది

''ఒకళ్లేమిటి? ప్రతివాళ్లకీ అదే గొడవ. అక్కడికి యేదో పెళ్లికాక మానేసినట్లు. జాలి చూపించడం ఒకటి''

కాస్సేపటికి శాంత చిరాకు తగ్గించుకుని, ''అయితే, అమ్మా! ఆ రాజమండ్రివాళ్లతో నాకు ఇరవై రెండేళ్లని చెప్పారా?'' అని అడిగింది.

''అవును ఏం?''

''ఎందుకమ్మా అంత అబద్ధాలు చెప్పుకోవలసిన ఖర్మ! శారద మేనత్త రాజమండ్రి నుండి వచ్చింది దాని పెళ్లికి ఆ పెళ్లి వాళ్లిళ్ల వీళ్ళింటికి దగ్గరేట. నా ఆరాలన్నీ అడిగి, ఆ పెళ్లికొడుక్కి 'వరహీన' మని నన్ను చేసుకోలేదని అందర్లోనూ చెప్పింది అంతేకాదు. నాకు కనీసం ఇరవైఆరో, ఇరవైయెనిమిదో ఏళ్లుంటాయనీ, ఇరవైరెండని అబద్ధాలు చెప్పారని అందరితోనూ అన్నారట.'' ఆ మాట లంటుంటే శాంత కళ్లల్లో నీళ్లు చిందాయి

శాంత తల్లి మండిపడుతూ, ''వాళ్ళ బ్రతుక్కి వాళ్ళు నిన్ను కాదనడమా? వాడికి ముప్ఫయ్యేళ్ళకి ఎక్కువే వుంటాయి ఎన్నేళ్ళ పిల్ల కావాలట!'' అంటూ తన అక్కసు తీర్చుకోసాగింది.

చాల అవమానం జరిగినట్లు బాధపడింది శాంత ఆ పెళ్లికొడుకంటే అభిమానంవల్ల గానీ, ఆ సంబంధం తప్పిపోయినందుకుగానీ కాదు నిజానికి తనకు తగ్గవాడు కాదతను. అయినా తననే వాళ్ళు నిరాకరించే పరిస్థితి ఎందుకేర్పడింది? ఆడపిల్లకీ అనర్హత ఎందుకు?

* * *

ఇంటికొచ్చిన ప్రతివాళ్ళూ తన పెళ్లి గురించి అడిగే ప్రశ్నలు వింటుంటే శాంతకు మునుపటిలా వేళాకోళంగా వుండటంలేదీ మధ్య పైగా తెలీని చిరాకూ కోపమూకూడా వస్తున్నాయి

అయిదారేళ్ళ క్రిందటయితే ''అసలు నేను పెళ్లే చేసుకో'' ననీ, ''నా పెళ్లికి మీకందరికీ తొందరెందు''కనీ గర్వంగా జవాబులు చెప్పేది తల్లి కూడా తన ధోరణికి మురిసిపోతుండేది

''అదింకా చిన్నపిల్ల పైగా వద్దు మొర్రో అంటుంటే బలవంతంగా ముడేస్తామా ఏమిటి? చేయదలచుకుంటే కావలసినన్ని సంబంధాలు వస్తున్నాయి.'' అనేది ఆవిడ.

అయితే ఆవిడ అత్తగారు, అంటే శాంత బామ్మగారు మాత్రం బుగ్గలు నొక్కుకుంటూ,

''దానికేం తెలుసు, చిన్నపిల్ల అయినా ఆడపిల్ల పెళ్లి ఒద్దనక కావాలని అడుగుతుందేమిటి? ఏ వయసుకి తగ్గ ముచ్చట ఆ వయసులో మనం చెయ్యాలిగానీ'' అంటూ సణుగుతూండేది

''ఇప్పుడు మీ చిన్నప్పటిలా పెళ్లిళ్లు చేయటల్లేదులెండి అత్తగారూ! అయినా మీ అబ్బాయిగారి నడగండి ఆయనకేమీ పట్టనట్లు కూర్చుంటే నేనేం చేసేది?'' అంటూ తప్పంతా 'ఆయన' మీదకి నెట్టేది

సరస్వతమ్మగారూ, వెంకట్రామయ్యగారూ

(30వ పేజీ చూడండి)

"మహాత్ముడు" చిత్రానికి ఆచార్య ఆత్రేయ మాటలను, చలపతిరావు సంగీతాన్ని, సెల్వరాజ్ ఛాయను, జి. వి. సుబ్బారావు కళను నిర్వహిస్తున్నారు.

జులైలో "అక్కినేని ... శారద" పాల్గొనే పాటల చిత్రీకరణ పూర్తయితే, "మహాత్ముడు" చిత్రాన్ని ఆగస్టు 15 కు అందించాలని, నిర్మాత గోపీనాథ్ అభిప్రాయపడుతున్నారు.

**హిందీలో జేబుదొంగ**

తెలుగులో అసాధారణ విజయాన్ని చవిచూచిన "జేబుదొంగ" చిత్రాన్ని, హిందీ భాషలోకి అనువ

## సినిమా

దించారు, నిర్మాత చటర్జీ. ఈ చిత్రంలోని పాటలను ఆశాభోన్స్లే పాడారు.

**జూదగాడు**

సమత ఆర్ట్స్ నిర్మించనున్న వర్ణ చిత్రానికి "జూదగాడు" అని పేరిడినట్టు, జూన్‌నుంచి షూటింగు ప్రారంభమవుతున్నట్టు పాఠకులకు తెలిపాను.

ఈమధ్య చటర్జీని, వారి ఆఫీసులో కలిసినప్పుడు, "జేబుదొంగ" డబ్బింగ్ కార్యక్రమంలో పూర్తిగా నిమగ్నమై వున్నందువల్ల, "జూదగాడు" షూటింగును ఆగస్టుకు వాయిదా వేసినట్టు చెప్పారు.

ఈతరం ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలు వున్న "జూదగాడు" చిత్రానికి ఆత్రేయ, వెంకటరత్నం, చక్రవర్తి ముఖ్య సాంకేతిక సారథులు.

'హీ—మాన్'కు "జూదగాడు" పాత్ర పెద్ద వెరైటీ. మాస్‌ను ఆకర్షించే పాత్ర శోభన్‌బాబుది.

— **శ్రీనివాస్**

## కల్యాణ ఘడియ

(23వ పేజీ తరువాయి)

ఉత్తర దక్షిణ ధృవాలు. ఏ విషయంలోనూ ఒకరితో మరొకరు ఏకీభవించకపోవడం వాళ్ల దాంపత్య చరిత్ర దృష్ట్యా వాళ్లిద్దరికీ ఆనందప్రదమయ్యే వుండాలి. శాంత పెళ్లి వెంటనే చేయాలని వాళ్ళలో ఎవరికైనా తోస్తే రెండోవాళ్ళు "అంత మించిపోయిందేమిటి? అన్నివిధాలా మనకి నచ్చిన సంబంధం దొరికినప్పుడే చేయవచ్చు" ననేవారు. ఆఖరి కూతురు — దాన్ని కూడా పంపించివేయాలని అంతర్గతంగా వున్న దిగులువల్లో, యేమో, యీ విషయంలోమాత్రం ఆ వాదనే నెగ్గేది.

వెంకట్రామయ్యగారు పెద్ద ఉద్యోగంచేసి రిటైరయ్యారు. పెద్ద లిచ్చినదీ, తను సంపాదించినదీ, కావలసినంత ఆస్థి వుంది. బోలెడు కట్నాలు యిచ్చి లెచ్చుకున్న అల్లుళ్లవల్ల తమ కూతుళ్ళూ, బోలెడు కట్నాలతో వచ్చిన కోడళ్ల వల్ల తమ కొడుకులూ అంతగా సుఖపడ్డంలేదని వాళ్ళ అభిప్రాయం. ఎదిగిన పిల్లలందరూ తల్లి తండ్రుల పట్ల తమ అనాదరవు ప్రవర్తన కప్పిపుచ్చుకోవడానికి అటువంటి అభిప్రాయాలు కలిగిస్తారేమో!

ఏది యేమైనా, అతి గారాబంగా పెరిగిన ఆఖరి కూతురు శాంతకి మాత్రం అన్నిరకాలుగా తమకు నచ్చిన అల్లుణ్ణి తీసుకురావాలన్న కోరికతో, ఒకమాదిరి పెళ్లికొడుకులు అసలు ఆ తల్లి తండ్రులకి కనబడలేదు. తల్లితండ్రుల ప్రేమలో, స్వేచ్ఛగా పెరిగిన శాంతకికూడా ఆడపిల్లకి పెళ్లి అత్యవసరం అనిపించే సందర్భ మేదీ రాలేదు. అంతే కాకుండా తల్లి ద్వారా తన అక్కలు బావలతో పడే బాధలూ, మరో సుబ్బమ్మ కూతురు వెంకమ్మని మొగుడు పెట్టే బాధలూ, విని, విని, అసలీ పెళ్లి అనే విషవలయంలో చిక్కుకుని ఆడవాళ్ళు అన్ని బాధలు పడుతున్నారనీ, అదే ఆడదాని బాధలకి మూలమనీ ఒక అభిప్రాయం ఏర్పరుచుకుంది.

అందుకే, బి. ఏ. పాసయ్యాక ఆ ఊళ్ళోనే ఒక కాన్వెంటులో టీచరుగా చేరింది. ఇంట్లో తన పెళ్లి ప్రస్తావన వచ్చినపుడు ఆడపిల్లకి సహజమైన సిగ్గువల్ల కొంతా, పెళ్లిపట్ల తను ఏర్పరుచుకున్న అభిప్రాయాలవల్ల కొంతా, "ఎందుకు బాబూ! పెళ్లి?" అంటూండేది.

"ఆ మాట నిజమేనే తల్లీ! చేసుకున్న వాళ్ళంతా ఏం సుఖపడి యేడుస్తున్నారు కనుక? రుక్మిణత్త కూతురు సంగతి విన్నావుకాదూ! దాని మొగుడు పెట్టే బాధలు పడలేక నూతిలో దూకిందట. ఎలాగో గండంగడిచి బైటపడిందనుకో" అంటూ తల్లి చెప్పే ఉదాహరణలు విన్నప్పుడు స్త్రీకి యేమాత్రం రక్షణలేని యీ సమాజపు స్థితి తలచుకుని బాధపడేది శాంత.

"అన్ని బాధలు పడుతూ ఆ మొగుణ్ణిపట్టుకు వేలాడేబదులు హాయిగా వాణ్ణి ఒదిలేసి తన బ్రతుకు తను బ్రతకకూడదటే?" అని అడిగేది తల్లిని.

"ఎలా వదిలేస్తారమ్మా! ఆ మూడుముళ్ళూ పడ్డాక మంచో, చెడో వాడితోపడి వుండవలసిందే. విడిపోతే మరింత పరువుతక్కువ." ఇలా సాగేవి సంభాషణలు.

రెండేళ్ళక్రితం ఒకసారి శాంత చిన్నాన్న వచ్చాడు వాళ్లింటికి. ఆయన ఢిల్లీలో పెద్ద ఉద్యోగంచేసి అక్కడే స్థిరపడ్డాడు. ఆయనంటే చాల గౌరవం శాంతకి. ఆయనకి కూడా ఆ పిల్లంటే మొదట్నుంచీ చాల ఆపేక్ష.

ఆయన అక్కడున్న రెండు రోజుల్లోనూ శాంత పెళ్లి విషయం ప్రస్తావనకొచ్చింది. అన్నగారికి సలహా యిస్తున్నట్లుగా అన్నాడాయన, "పిల్ల పెద్దదయినకొద్దీ అంతకంటే పెద్దవాడయిన పెళ్లికొడుకు దొరకాలిగా అన్నయ్యా! అన్ని అర్హతలు వున్న పెళ్లికొడుకులు అంతకాలం ఎందుకాగుతారు? మనకు అన్నివిధాలా నచ్చిన సంబంధం దొరకాలంటే ఆలస్యం చెయ్యడం మంచిదికాదు."

దానికాయన, "నిజమేరా! కాని అమ్మాయీ, మీ వదినాకూడా ఇంకా..." అంటూండగా, మధ్యలో కలిగించుకుని, సరస్వతమ్మ,

"తప్పంతా నామీద వేస్తున్నారు నాయనా! నేను మాత్రం మంచి సమ్మంధం తెచ్చి చేయ వద్దన్నానా?" అంటూనే పెళ్లిళ్ల చేసుకున్నవాళ్ళ బాధలూ, యీ సంబంధాలపట్ల తన అభిప్రాయాలూ వెల్లడించసాగింది, రుక్మిణి కూతురూ వగైరాల ఉదాహరణలతో.

వదినగారి తత్వం తెలిసినవాడే గనుక ఆయన, "అదేమిటి వదినా! ఎవరో బాధలు పడుతున్నారుగదా అని పిల్ల పెళ్లి మానుకుంటామా ఏమిటి?" అని, శాంతవైపు తిరిగి,

"ఏమ్మా! పెళ్లెందుకు వద్దంటున్నావు తల్లీ?" అనడిగాడు. ఆమెకేమీ సమాధానం దొరకలేదు వెంటనే. కొంచెం ఆగి, తల వంచుకుని,

"నేనుకూడ వెళ్ళిపోతే మా అమ్మ, నాన్న ఒంటరిగా ఎలా వుంటారు బాబాయ్! ఆఖరికి ఏ చిన్న పనికయినా నాన్న యీ వయసులో కష్టపడవలసి వస్తోంది." అంది. తల్లి ఆమెకేసి ప్రేమగా చూసింది.

ఆయన నవ్వుతూ, "పిచ్చిపిల్లా! వాళ్ళమీద నీకున్న ప్రేమ మంచిదేగాని ఎన్నాళ్ళని వుండిపోతావమ్మా వాళ్లకోసం! అటువంటి ఆలోచనలు పెట్టుకోకు. తల్లితండ్రులకోసం ఆడపిల్ల పెళ్లి మానుకోవడం అసహజం. ఇంతకీ, వాళ్ళకేం లోటొస్తుందని? ఏ కొడుకు దగ్గరున్నా, ఏ కూతురు దగ్గరున్నా, నెత్తిమీద పెట్టుకుంటారు." అన్నాడు. ఆ మాటలు శాంతతో అన్నప్పటికీ, అవి తమ నుద్దేశించి అన్నట్లే అనిపించింది వాళ్ళకి.

ఆయన వెళ్లిపోతూ,

"వదినా! మీకోసం శాంత పెళ్లి మానదని నాకు తెలుసు. అయినా, ఆడపిల్లకి పెళ్లి గురించి భయంకరమైన అభిప్రాయాలు కలిగించడం, మగాళ్లందరూ దుష్టులన్న భావం కలిగించడం మంచిదికాదు. జీవితాన్ని గురించి ఆలోచించుకునే అవకాశం వాళ్ళకే యివ్వాలి." అని చెప్పి మరీ వెళ్లిపోయాడు.

అమాత్రం చనువూ, అర్హతా వున్నవాడే కనుక ఆయన మాటలకి వాళ్లేం కష్టపెట్టుకోలేదు. అయితే తప్పంతా ఎవరిదన్న విషయంమీద మాత్రం భార్యాభర్త లిద్దరూ వాదించుకున్నారు.

చిన్నాన్న మాటలు విన్న తరువాత శాంత ఆలోచనల్లో చాల మార్పు వచ్చింది. తెలిసో, తెలియకో తల్లితండ్రులూ, తనకితానూ కూడా అన్యాయం చేసుకుంటున్న భావం ఆమెకి కలగసాగింది. వివాహంయొక్క అవసరాన్ని గుర్తించే పరిణామం ఆమె మనసూ, వయసూ, పొందడం కూడా అందుకు దోహదం చేసింది.

తల్లిదండ్రులు ఆ తరువాత తన పెళ్లికోసం చేసే ఏ ప్రయత్నాన్నీ ఆమె కాదనలేదు. పెళ్లి వద్దనడంకూడా మానివేసింది.

అయితే యీ రెండేళ్ళుగా తన పెళ్లికోసం జరిగిన ప్రయత్నాలేవీ సంతృప్తి కలిగించలేదు. అయిదారుగురు పెళ్లికొడుకులు వచ్చి తనను చూసి వెళ్లారు. వాళ్ళలో అన్నివిధాలా తనకుగాని, తల్లి తండ్రులకు గాని ఒక్కరూ నచ్చలేదు. అయితే విచిత్ర మేమిటంటే వాళ్ళలో ముగ్గురు తామిచ్చే కట్నం చాలదనీ, మిగిలినవాళ్ళు వేరే ఏవో కారణాల వల్లా తన సంబంధానికి సుముఖత చూపలేదు.

[ ఇంకా వుంది ]

# కల్యాణ ఘడియ

## 'సత్యవతీమూర్తి'

*(గత సంచిక తరువాయి)*

'ఫారన్' వెళ్ళివచ్చిన ఓ పెళ్ళికొడుకు తను మానుకోలేని త్రాగుడు అలవాటు గురించి నిక్కచ్చిగా చెప్పాడు. కారులో దిగిన మరో పెళ్ళికొడుకు సింహాల్లాంటి కుక్కపిల్లలను తెచ్చి తనతో సోఫాలో కూర్చోబెట్టుకున్నాడు. ఆ కుక్కలు వెళ్ళే దాకా ముసలివాళ్ళిద్దరూ నిజంగానే హడలిపోయారు.

పెద్ద ఆఫీసరుగా పనిచేస్తున్న ఒకతను, ఇంట్లో ఏది వండమంటే అది వండాలనీ, ఫార్వర్డుగా వుండగలిగితేనే తాను చేసుకోగలననీ చెప్పాడు.

వస్తున్న సంబంధాల తీరుతెన్నులు గమనిస్తుంటే అందరికీ మతులు పోతున్నాయి. నాలుగయిదేళ్ళ క్రితం తాను అవునంటే చేసుకోవడానికి సిద్ధంగావున్న వాళ్ళందరికీ పెళ్ళిళ్ళయిపోయాయట! అది సరస్వతమ్మగారి బాధ! పద్దెనిమిదేళ్ళకే ఆడపిల్లకి పెళ్ళి చేయడం ఎంత అవసరమో ఇంటికొచ్చిన వాళ్ళందరికీ ఉపన్యసిస్తున్నారు వెంకట్రామయ్యగారు. ఈ గొడవలతో తను నిజంగానే పెద్దదయిపోయినట్లు, బాధపడసాగింది శాంత. అందుకే అలంకరణమీద కూడా శ్రద్ధ హెచ్చింది.

పండుగలకీ, పురుళ్ళకీ పుట్టింటికి వచ్చిన అక్కలూ వాళ్ళూ కూడా తనకి పెళ్ళి కాలేదని జాలి చూపించడం, తనకంటే చిన్నవాళ్ళ పెళ్ళిళ్ళకి ఎప్పుడన్నా వెళ్ళినప్పుడు వినవలసివచ్చే వ్యాఖ్యలూ భరించలేకపోతోంది శాంత.

* * *

ఈసారి శశిరేఖ వచ్చినప్పటినుండీ శాంత మనసులో రవి మెదులుతున్నాడు. అతనేం చేస్తున్నాడో? బహుశా పెళ్ళయివుంటుంది, పిల్లలు కూడానేమో! ఆ! పెళ్ళి అయితే ఎదురింటి మామ్మగారికి తెలీకుండా అవుతుందా? ఆవిడకి తెలిస్తే అందరికీ తెలిసినట్లే. ఆవిడో పెద్ద పబ్లిసిటీ ఆఫీసరుగదా!

తన ఆలోచనలకు తనకే నవ్వు వచ్చేది. రవి మీద ఎక్కడో తన మనసు లోపలి పొరల్లో అభిమానం పెల్లుబుకుతున్నట్లుండేది. మళ్ళీ ఏదో దిగులు! "అతను తనను ప్రేమించి, అర్థించినపుడు తిరస్కరించిన తను, యీనాడు అతనికి జ్ఞాపకమైనా వుంటానా" అని.

రోజూ శశిరేఖ తనతో కబుర్లు చెప్పుకోవడానికి వస్తూనేవుంది. ఒకరోజు అడిగింది శాంత, రవిని గురించి. అతను ఎమ్. ఫారం. ప్యాసై బొంబాయిలో పెద్ద ఫార్మస్యూటికల్ ఫరమ్‌లో పని చేస్తున్నాడనీ, పదిహేను వందలు జీతం అనీ చెప్పింది. ఆనాటి అతని రూపం గుర్తువచ్చింది శాంతకి. పెళ్ళయిందా అన్న ప్రశ్న నోటిదాకా వచ్చికూడా అడగలేక పోయింది శాంత.

ఆరోజు తలంటుపోసుకుని ఏదో పత్రిక తిరగేస్తోంది శాంత. ఎందుకో మనసంతా వుత్సాహంగా వుంది. ఆరోజు తెల్లవారుఝామున లేచేముందు కన్న కల మాటిమాటికీ గుర్తుచేసుకుంటోంది. అందులో తనూ, రవీ... యీ ఆలోచనలు మనసులో ముసురుతున్న సమయంలోనే శశిరేఖ ఇంచుమించు పరిగెత్తుతున్నట్లుగా వచ్చింది. వస్తూనే, "మా అమ్మ నాన్న వారంరోజుల్లో వస్తున్నారు శాంతా! రవిని కూడ వీలైనంత త్వరలో శలవు పెట్టుకుని రమ్మని రాశారుట నాన్న." అంది.

"ఏమిటి విశేషం?" అడిగింది శాంత.

"ఈ ఏడు రవికీ, వీలైతే నాకూ పెళ్ళిళ్ళు చేసెయ్యాలని చాలా పట్టుదలగా వున్నారు నాన్న. అందుకే..."

శాంత మనస్సులో చెప్పలేని ఆందోళన. "ఎలాగైనా పెళ్ళి చేసేస్తారా? అయితే సంబంధాలు ముందు కుదిరేవుంటాయి." మనసులో అనుకుంటున్న మాటలు పైకే వచ్చేశాయి.

"అదేగదా పేచీ! ఏ సంబంధం చూచినా ఏదో వంకపెడతాడు అన్నయ్య. వాడి మనసులో ఏముందో ఏమో!" అని మళ్ళా,

"నువ్వు నమ్ము, నమ్మకపో శాంతా! నాకెప్పుడూ నిన్ను వదినా అని పిలవాలనుంటుంది! నీలాంటి వదిన వస్తే ఎంత బాగుంటుంది!"

ఆ మాటలు శశిరేఖ ఎందుకన్నదోగాని, శాంత గుండెల్లో గంటలు మ్రోగినట్లయింది. రవి ఇంకా పెళ్ళి చేసుకోలేదన్న ఆనందం ఒకవంక— "తెల్లవారుఝామున కలవస్తే నిజమవుతుందంటారట..." అనిపించిందామెకు. పైకిమాత్రం, "ఛీ! ఫో! అవేం మాటలు?" అంది కోపం నటిస్తూ.

"నీకు బాధ కలిగిస్తే క్షమించు శాంతా! నిజమే ... మీరు గొప్పవాళ్ళు ... అలా అనడం నాదే పొరబాటేమో..." యింకా ఏదో అనబోతున్న శశిరేఖను చూస్తుంటె ఆమెకు ముద్దొచ్చింది.

"ఛ! ఛ! నేనలా అనలేదు శశీ! నిజంగా నీ మాటలు నాకు సంతోషమే గలిగించాయి, నమ్మవూ?" బుజ్జగించింది. కాస్సేపుండి మళ్ళా,

"అయినా నీ పిచ్చిగానీ, మీ అన్నయ్యకు నేను జ్ఞాపకమైనా వున్నానో లేదో ... యీసారి నువ్వు ఉత్తరంరాస్తే నేను మరీ మరీ అడిగానని రాయి."

"తప్పకుండా రాస్తానొదినా!" అంటూ తుర్రుమంది శశిరేఖ.

శాంతకు మనసెంతో ప్రశాంతంగా అయిపోయింది. ఏదో నూతనోత్సాహం పెల్లుబుకుతోంది మనసులో. రవి రాసిన మాటలు జ్ఞాపకం వస్తున్నాయి. నిజంగా ఏ దేవతలయినా కరుణిస్తున్నారా! అతని ప్రేమ అంత బలమైనది కాకపోతే ఇన్నాళ్ళూ ఒంటిగా వుండిపోతాడా! తనకోసమేనా ఆ నిరీక్షణ? ఆ ప్రశ్న ఉదయించినపుడు మాత్రం పరీక్షకి వెళ్ళబోతున్న విద్యార్థినిలా ఆందోళన చెందసాగిందామె.

* * *

వారం పదిరోజుల్లో వస్తాడనుకున్న రవి మూడురోజులు తిరిగేసరికి అక్కడ దిగాడు.

ఆరోజు ఆదివారం సాయంత్రం శశిరేఖ వచ్చి శాంతని వాళ్ళింటికి రమ్మని బ్రతిమాలడం మొదలెట్టింది.

"పోనీ వెళ్ళకూడదామ్మా! ఆ అమ్మాయి అంతగా పిలుస్తుంటేనూ!" అంటూ ప్రోత్సహించింది సరస్వతమ్మ.

* * *

"మా అన్నయ్య, పేరు రవి." అంటూ పరిచయం చేసేదానిలా చెప్పసాగింది శశిరేఖ.

"మాకు తెలుసులేవోయ్! నీ పరిచయాలూ, నువ్వూను" అన్నాడు రవి. "క్యారమ్స్ ఆడుకుందాం" అని ఇద్దర్నీ కుర్చీలమీద కూర్చోబెట్టి, "కాఫీలు తెస్తా" నంటూ లోపలి కెళ్ళింది శశిరేఖ. వాళ్ళిద్దరే అక్కడ. కొద్ది క్షణాల నిశ్శబ్దం తరవాత రవి,

"శాంతా! నేను గుర్తున్నానా? నామీద కోపం లేదుకదా?"

సిగ్గు ముంచేస్తుంటె, అతి కష్టంమీద మాట్లాడింది శాంత,

"మీమీద కోపమా! ఎప్పుడూ లేదు. ఉంటే మీకే వుండాలి నామీద కోపం."

"నేనింతవరకూ పెళ్ళి చేసుకోకుండా ఎందుకుండిపోయానో, ఇంకా ఎన్నాళ్ళయినా ఇలాగే వుండిపోవాలని ఎందుకు నిర్ణయించుకున్నానో చెప్పినా నువ్వు నమ్మవేమో!" శాంత మొహంలో వేయి దీపాల వెలుగు చూస్తూ అన్నాడు రవి,

"శశి రాసిన వుత్తరం చూసి ఏమనిపించిందో తెలుసా? అయిదేళ్ళ క్రితం పెట్టుకున్న దరఖాస్తుకి ఇంటర్వ్యూ పిలుపొచ్చినట్లు..."

ఆనందం మనసు నిండిపోగా, ఏం మాట్లాడాలో తోచక,

"ఇంకా నామీద ... మీకు..."

"ఎంత ప్రేమ వుందో, అది ఎలా పెరిగిందో, చెప్పాలంటే చాలకాలం పడుతుంది. బహుశా ఒక

రాజమండ్రి మాత్రు కళా కేంద్రం వారు మే 9న హైదరాబాదు ఆంధ్రపత్రిక కార్యాలయంలో శ్రీ వేంకటేశ్వర సుప్రభాత చిత్ర కళా ప్రదర్శన నిర్వహించారు. రాజమండ్రి నివాసి, అక్కడే చిత్రకళని అభ్యసించిన శ్రీ శ్రీపతి శ్రీధర్ మాత్రు కళా కేంద్ర సంస్థాపకులు. 28 కళాఖండాలుగా సుప్రభాత శ్లోకాలని మనోజ్ఞంగా వీరు చిత్రీకరించారు. వీరి కుమారులు జనార్దన్, సత్యనారాయణ, బాలసుబ్రహ్మణ్యాలు సుప్రభాతం శ్లోకాల్ని చెప్తూ వాటికి వేదాంత, లౌకికపరంగా వున్న అర్థాల్ని కళాఖండాల్లో ఎలా చిత్రీకరించినదీ వివరించారు. ఈ ఫొటో ఆ సందర్భంలో తీసినది. దేశం అంతటా వీరి ప్రదర్శనలు నిర్వహించబడినాయి. [ఫొటో: శ్రీధర్]

జీవితం చాలదు. అందుకే జన్మ జన్మలకీ నీకోసం నేను...''

శాంత హేండ్ బ్యాగ్‌లో నుంచి ఒక పాత కాగితం తీసి రవి చేతిలో పెట్టింది. అది రవి రాసిన పాత ఉత్తరం. అది అందుకొంటుంటే రవి మొహం వెలిగిపోయింది.

''శాంతా! నేనెంత అదృష్టవంతుణ్ణి? యింతకాలం నా వుత్తరం నువ్వు దాచిపుంచావన్న తలపు మాత్రాన యీ అయిదేళ్లుగా నేను పడ్డ బాధ మర్చిపోగలను.'' అన్నాడు.

''నన్ను క్షమించండి! యిన్నాళ్లు మీ ప్రేమని గుర్తించలేని దురదృష్టవంతురాలిని'' అంది శాంత.

''మనం గుర్తించడం ముఖ్యంకాదు శాంతా! మన ప్రేమని దైవం గుర్తించాడు. అందుకే యిలా కలిపాడు.''

శశిరేఖ కాఫీకప్పులతో ప్రవేశించింది, ''ఏమిటి, గుసగుసలాడుకుంటున్నారు?'' అంటూ.

రవి నవ్వుతూ, ''ఏంలేదు శశీ! నీగురించే ఆలోచిస్తున్నా. మరి, నీకు శాంతలాంటి వదిన వస్తే ఎంత బాగుంటుందీ? అందుకని..''

''ఆ! అందుకనీ...'' యేమీ తెలీనిదానిలా బుగ్గమీద వెయ్యి నొక్కుకుంటూ అడిగింది.

''మరి మనం ఎలాగూ యీ విషయాలు డైరెక్టుగా అమ్మకో, నాన్నకో చెప్పలేంకదా! అందుకని నువ్వు ముందుగా బామ్మ చెవిలో వేశావనుకో...'' శశి అందుకుని, ''ఆవిడగారి పబ్లిసిటీతో రెండిళ్లల్లోని పెద్దలూ మేలుకుని, కార్యసన్నద్ధులవుతారన్నమాట! అంతేనా శాంతమ్మా! ఎంత నేర్చినావమ్మా?'' అంది నాటకపక్కీలో.

శాంత సిగ్గుతో రెండు చేతులతోనూ మొహం కప్పేసుకుంది.

త్వరలో

## బాంధవ్యాలు

సీరియల్



# కైటుక్ర

మంథా వేంకట రమణారావు

*(గత సంచిక తరువాయి)*

''ఇలా బెదిరిస్తారనే నాన్నని తెచ్చేను...''

''ఏడీ నీ నాన్న ... ఎక్కడున్నాడు?''

''మీ కలక్టర్ దగ్గరకి వెళ్లి మాట్లాడుతున్నారు. పెళ్లాన్ని పుట్టింట వదిలి మీరిక్కడ ఒక వెలుగు వెలిగిస్తున్నారని చెప్తున్నారు. నన్ను వీధినపెడితే మీ ఉద్యోగం ఊడుతుంది. అదయ్యేక మా బావ ఇండస్ట్రీలో గుమస్తాగా చేరక తప్పదు...''

ఆవేశంతో ఆమెని కొట్టేడు. ఆవేశం తగ్గే వరకూ ఆమె తన్నులుతింది. తరవాత ఆపింది. ఆమె నూకరాజుకన్నా రెండు అంగుళాల ఎత్తు. మంచి పుష్టయిన విగ్రహం. అతడి చేతులు పట్టుకుంది గట్టిగా ... ఆమెని కొట్టడంవల్ల అతడి చెయ్యే నొచ్చింది. ''మీ కోపం తగ్గిందికదా? ఇంక ఆపండి ... లేపోతే...''

''ఏం చేస్తావ్?'' అరిచేడు. ''పైన నాన్న వున్నారు యిద్దరు పోలీసు జవాన్లతో...'' చల్లగా చెప్పింది. ''కలక్టర్ యింటికి వెళ్లేడన్నావ్?'' ''ఇద్దరం కలిసే వెళ్లేం. నన్ను చంపే ధైర్యంకల మగాళ్లేమోనన్న భయంతో బందోబస్తుతోనే వచ్చేం.'' అంతలో మామ ప్రవేశం. ''కోపం తగ్గిందా అల్లుడూ? చూడు ... నువ్వేదో అపోహ పడ్డావు... పేరుకి బావేకాని శ్రీధర్ అన్నలాటివాడు దానికి ... వాడికే ఇద్దాం అనుకుంటే అమ్మాయే ... 'చూడు నాన్నా ... బావని ఎప్పుడూ అన్నలానే చూస్తూవచ్చేను...మరోలా చూడలేను...' అంది... ఒక శుభవార్త నీకు...కలక్టరున్నాడే?... నా ఫ్రెండు కొడుకు. నీమీద మంచి అభిప్రాయం వుంది...నీకు ఆర్. ఐ. పోస్టు రాబోతోంది ... నీ పేరు వెళ్లింది మీదకి ... నీకు అమ్మాయిమీద వుత్తరాలు రాసిన వాళ్లే నీమీద పుల్లలు పెడతారు ... రహస్యంగా వుంచు వచ్చేవరకూ ... ఇంక నీ పెళ్లాం నీదగ్గరే బుద్ధిగా పడివుంటుంది ... ఏమే పన్నగం... ఏమంటావ్...?'' ''అలాగే నాన్నా! నేనెప్పుడన్నా అతని మాట కాదన్నానేమిటి?'' అందామె. ఆ దెబ్బతో పూర్తిగా ఓడిపోయేడు నూకరాజు. మనస్సులోనే ఏడ్చేడు. ఎవరు వినేవారు?

ఆ రాత్రి మరో శుభవార్త చెప్పింది ... తనకి (పన్నగానికి) నాలుగోనెలట! పుట్టింటికి వెళ్లి వుండి నాలుగు నెలలయింది. ఇక్కడ బయట వున్నాకే వెళ్లింది. నాలుగోనెల కుండవలసిన లక్షణాలు లేవు. కడుపు ఎత్తుగా లేదు! ఏడో నెల